# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 188 | శుక్రవారం 29–11–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


# ఇకపై పదిలో నో ఇంటర్నల్ మార్క్స్

- పదో తరగతిలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం
- ప్రస్తుతం ఇంటర్నల్‌కు 20 మార్కులు
- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతిలో 100 మార్కులకు గానూ 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులతో ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని రద్దు చేస్తు ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. దీంతో ఇక నుంచి 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్స్ ఇవ్వాలని నిర్ణయించింది.



## వరస ఘటనలతో రంగంలోకి..

# టాస్క్‌ఫోర్స్

## గురుకులాలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు..

- పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశాలు
- ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తేల్చనున్న టాస్క్‌ఫోర్స్
- ఇకపై ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గురుకులాలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు తెలంగాణ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూశాయి. ఈ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను టాస్క్‌ఫోర్స్ తేల్చనుంది.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తేల్చి, బాధ్యులను గుర్తించనుంది.

మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్

- మాజీ ఎంపీ నామ



వివరాలు 2లో



## కొండా సురేఖపై కేసు నమోదుకు కోర్టు ఆదేశం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

మంత్రి కొండా సురేఖపై నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాను పరిగణనలోకి తీసుకున్న నాంపల్లి కోర్టు కొండా సురేఖపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసింది. తనపై కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలకు , ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున కోర్టులో పరువు నష్టం కేసు వేశారు.దీనిని విచారించిన న్యాయస్థానం పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంది. మంత్రికి సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఆరోజు జరిగే విచారణకు మంత్రి హాజరు కావాలని ఆదేశించింది.నాగచైతన్య, సమంత విడాకులపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరువు నష్టం దావా వేశారు. ఈ రెండు కేసుల్లోనూ పిటిషనర్ల వాదనలను కోర్టు రికార్డ్ చేసింది.



# ప్రమాణ స్వీకారం చేసిన ఝార్ఖండ్ సీఎం సోరెన్

- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు

**ఝార్ఖండ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎంకాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్‌కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,

మిగతా 2లో

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఏఈ



- రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు**

వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లంచం తీసుకుంటూ ఏఈ కార్తీక్ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.కాంట్రాక్ట్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారిగూడెకు చెందిన మాజీ సర్పంచ్ సతీశ్‌ను ఏఈ కార్తీక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏఈ కార్తీక్ మాజీ సర్పంచ్ నుంచి రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఏఈని అధికారులు విచారించి కేసు నమోదు చేశారు.



## వీవీఐపీలు, సర్కార్ ఉద్యోగులకు..

# స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

యావత్ దేశానికి మార్గాన్ని నిర్దేశిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయమరియు కుల సర్వేలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, ఇతర అధికారులు, ఎన్యుమరేటర్లు, సిబ్బందితో కూడిన సర్వే బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.సర్వే పురోగతి వివరాలను, సర్వేలో పాల్గొన్న ప్రజల స్పందన గురించి అధికారులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో



వివరాలు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.



వివరాలు 4లో

## ఆదివాసీ ప్రాంతాల్లో వంట గ్యాస్ వెతలకు

# పరిష్కారమేంటి..?

లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## రాజ్యాంగ ప్రతిని చేతపట్టి...

# ప్రియాంకాగాంధీ ప్రమాణస్వీకారం




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన ప్రియాంక గాంధీ,పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఆమెతో కలిసి తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ కూడా పార్లమెంట్ హౌస్‌కు చేరుకున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె పేరు పిలవగానే, ప్రియాంక గాంధీ రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని కేరళ సంప్రదాయం ప్రతిబింబించే ఆహార్యంలో ప్రవేశించారు. ఆ తరువాత, ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఇది రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని ప్రమాణ స్వీకారం చేసిన పరంపరను కొనసాగించే దృశ్యంగా మారింది.



# ధాన్యం రైతులకు పేమెంట్ వెంటనే చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** ధాన్యం విక్రయించిన రైతులకు పేమెంట్ విషయంలో ఆలస్యం లేకుండా త్వరగా చెల్లింపులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు మరియు పేమెంట్ అంశంపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు, ఆన్లైన్ ప్రక్రియ, రైతులకు పేమెంట్ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రావిణ్య మాట్లాడుతూ, రైతుల పేమెంట్ ప్రక్రియ వేగంగా సాగించాలని, అలాగే సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సొమ్ము కూడా వెంటనే చెల్లించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో సైకో కిల్లర్

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ఆదివారం (నవంబర్ 25న) ఉదయం సికింద్రాబాద్‌లోని ఓ రైలులోని వికలాంగుల పెట్టెలో మహిళ మృతదేహం కనిపించటం సర్వత్రా కలకలం రేపిన సంగతి తెలిసిందే. అయితే.. ఆ మహిళను ఎవరు హత్య చేశారని పోలీసులు ఆరా తీయగా.. విస్తుపోయే విషయాలు బయటికివచ్చాయి. హత్య చేసిన వ్యక్తి ఓ సైకో కిల్లర్‌గా గుర్తించిన పోలీసులు.. నిందితున్ని సోమవారం (నవంబర్ 26న) పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్‌లోని మహిళను తానే హత్య చేసినట్లు కరమ్‌వీర్ అంగీకరించాడు. ఈ విషయాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులకు వల్సాద్ పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో.. నిందితున్ని పీటీ వారెంట్‌పై హైదరాబాద్ తీసుకొచ్చేందుకు నగర పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే.. ఈ సైకో కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు పట్టుకుని విచారించగా.. నిందితుని గురించి సంచలన విషయాలు వెలుగులులోకి వచ్చాయి. నిందితులని స్టోరీ క్రైం థ్రిల్లర్ సినిమాను మించిపోయేలా ఉంది. ఆ వివరాలను పోలీసులు వెల్లడించారు.ఈ సంవత్సరంలో అక్టోబర్ 17 నుంచి నవంబర్ 24 మధ్య 35 రోజుల వ్యవధిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో సంచరిస్తూ ఐదు రాష్ట్రాల్లో ఐదు మర్డర్లు చేసిన ఈ సైకో కిల్లర్ పేరు.. భోలో కరమ్‌వీర్ జాట్ అలియాస్ రాహుల్. హర్యానాలోని రోహ్తక్‌లో ఉన్న మోక్రాఖాస్ స్వస్థలం. గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే పలు నేరాలు చేసినట్టుగా సమాచారం. హర్యానాకు చెందిన



కరమ్‌వీర్‌కు చిన్నతనంలోనే ఎడమ కాలికి పోలియో సోకింది. మరోవైపు.. చిన్నతనం నుంచే ఒంటరిగా ఉంటూ, విచిత్రంగా ప్రవర్తించేవాడు. దీంతో.. కుటుంబం కూడా కరమ్‌వీర్‌ను దూరం పెట్టింది. ఐదో తరగతితో చదువు మానేసిన కరమ్‌వీర్.. మొదట లారీ క్లీనర్‌గా పని చేసేవాడు. ఈ క్రమంలోనే.. డ్రైవింగ్ కూడా నేర్చుకున్నాడు.అయితే.. పోలియో ఉండటంతో కరమ వీర్‌ను ఎవరూ డ్రైవర్‌గా పెట్టుకోలేదు. దీంతో హైవేల్లో ఉండే దాబాల్లో పనిచేస్తూ.. అక్కడ పార్క్ చేసే లారీలను ఎత్తుకెళ్లడం ప్రారంభించాడు. అలా మెల్లిగా నేరాల బాటపట్టిన కరమ్ వీర్.. చోరీలు, కిడ్నాప్‌లు చేస్తూ ప్రొఫెషనల్‌గా మారిపోయాడు. రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో చేసిన నేరాలకు గానూ.. కరమ్ వీర్ మీద సుమారు 13 కేసులు నమోదైనట్టు పోలీసులు గుర్తించారు.





# తిరుమల తరహాలో శ్రీశైలం.. మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై ఫోకస్..

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముచ్చట్లు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలానికి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా కార్తీక మాసం, శ్రావణ మాసంలో శ్రీశైలం పుణ్యక్షేత్రం శివనామస్మరణతో మార్మోగుతుంది. అయితే అప్పుడప్పుడు ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్‌లు భక్తులను ఇబ్బందులు పెడుతుంటాయి. ఈ క్రమంలో శ్రీశైలానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి కోసం సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం నివేదికలు సమర్పించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శ్రీశైలం అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తరహాలోనే శ్రీశైలం అభివృద్ధికి నివేదికలు పంపాలని ఆదేశించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఇటీవల దేవాదాయ, పర్యాటకశాఖపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీశైలం అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నివేదికలు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పెంచలకోనలో చిరుత సంచారం.. హారన్ కొట్టడంతో పరుగో పరుగు ఈ నేపథ్యంలో అధికారులతో సమావేశమైన నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీశైలం అభివృద్ధిపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా పంపాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు నివేదికలు తయారు చేసి సమర్పిస్తే.. మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ చెప్పారు. మరోవైపు సున్నిపెంట నుంచి శ్రీశైలం వరకు రెండున్నర కిలోమీటర్ల మేరకు ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు కోసం ప్రతిపాదనలు కూడా మాస్టర్ ప్లాన్‌లో పొందుపరుస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ వెల్లడించారు. శ్రీశైలం అభివృద్ధి విషయానికి వస్తే విజయవాడ నుంచి ఇటీవల సీప్లేన్ సర్వీసులను కూడా ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ నుంచి ఇవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.

## వరస ఘటనలతో రంగంలోకి..

# టాస్క్‌ఫోర్స్

మొదటిపేజీ తరువాయి..

పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని తెలంగాణ సీఎస్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు ఆహారం వడ్డించాలి. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

వరుస ఘటనలతో ఆందోళన కాగా, రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలతో సర్వత్రా ఆందోళన నెలకొంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్టోబర్ 30న జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో దాదాపు 60 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజ (16) నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అటు, నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్పీ హైస్కూల్‌లోనూ ఫుడ్ పాయిజన్ ఘటనలు కలకలం రేపాయి. ఈ స్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది అస్వస్థతకు గురై వారం రోజులు కాకుండానే.. మళ్లీ అలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఈ నెల 26న అదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 29 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.దీనిపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు కాగా.. న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరును తీవ్రంగా ఆక్షేపించింది. 'వారంలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు ఏం చేస్తున్నారు.? పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా..?. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదు.' అని పేర్కొంది. మరోవైపు, ఈ ఘటనపై ప్రభుత్వం సైతం తీవ్రంగా స్పందించింది. ఫుడ్ పాయిజన్ వెనుక భారీ కుట్ర ఉందని.. త్వరలోనే దీన్ని ఆధారాలతో సహా బయటపెడతామని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ అంశంపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని సూచించారు. పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వరుస ఘటనలతో మంత్రులు, అధికారులు వసతి గృహాలు, స్కూళ్లలో మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు.



# జ్యోతిరావు పూలేకు నివాళి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్మ పూలే గారికి నివాళులు అర్పించినవారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, ఇతరనేతలు ఉన్నారు.






## డోన్వాన్ రవి తల్లి భద్రమ్మ కి

# మాజీ మంత్రి పువ్వాడ నివాళి..

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**ఖమ్మం జహీర్పుర 32 డివిజన్ కార్పొరేటర్ డోన్వాన్ సరస్వతి అత్తగారైన భద్రమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్ జే సి కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు వలరాజు,నాగండ్ల కోటేశ్వరరావు,పసుమర్తి రాంమోహన్,దనాల శ్రీకాంత్, రుద్రగాని ఉపేందర్,కన్నం ప్రసన్నకృష్ణ,ముక్కాల రాజేష్,రాంబాబు, మస్తాన్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ కి నివాళి అర్పించిన

# మాజీ మంత్రి పువ్వాడ..



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు**:నిన్న గుండెపోటుతో మరణించిన పోటు ప్రసాద్ మృతదేహాన్ని మమత మార్చురీ నందు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మి. పోటు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. వారి మరణం తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంత్ రావు,నగర కార్యదర్శి జానిమియా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా మహిళ నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశం చేసిన రోజే ఇల్లు దగ్ధం..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్ మణికొండలో దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. ఓ ఐటీ ఉద్యోగి కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేసిన రోజే ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పూజగదిలో దేవుడికి పెట్టిన దీపం కారణంగా మంటలు చేలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దాదాపు 25 లక్షల ఆస్తినష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

**మణికొండ అగ్ని ప్రమాదం**

సొంతిల్లు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారు. అందుకోసం రూపాయి రూపాయి జాగ్రత్తగా దాచి పెట్టుకుంటారు. కొందరు జీవితాంతం సంపాదించిన కష్టార్జితంతో సొంతిల్లు కొనుక్కుంటారు. ఇక హాయిగా అందులో జీవితం గడపొచ్చని ఊహించుకుంటూ ఉంటారు. అయితే దేనికైనా అదృష్టం ఉండాలి. కొందరు సొంతిల్లు తీసుకున్నా.. అందులో ఉందామనుకునేలోపే ఏదో ఓ విధంగా ఆటంకం ఎదురవుతుంది. వారి కలల్ని ఆ ఆటంకాలు కూల్చిస్తాయి. ఇంతకన్నా దురదృష్టం ఉండదనే విధంగా కొన్ని ఘటనలు చోటు చేసుకుంటాయి.



# కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం



**ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల మీడియా సమావేశంలో రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు**:రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం.. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.



# పట్టుబడిన గంజాయిని దహనం చేసిన పోలీస్ అధికారులు

**వరంగల్ క్రైమ్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల విలువైన ఐదు వందల ముప్పై ఐదు కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి పర్యవేక్షణలో హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ పరిశ్రమలోని బాయిలర్ లో పట్టుబడిన గంజాయిని దహనం చేశారు. ఈ కార్యక్రమం లో



వర్ధన్నపేట ఎస్. ఐ రాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేసిన

# తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కేఏ పాల్ పిటిషన్ఈ అంశం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందన్న హైకోర్టు ప్రస్తుతం తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టీకరణపార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

శుక్రవారం 29–11–2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# దుర్గామాత అనుగ్రహంతో..
# ప్రజలు సుభీక్షంగా ఉండాలి

○ ఇమ్మానుయేల్ రాజ్

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:** వేలేరు మండలం సోడషపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు, యువ నాయకుడు ఇమ్మానుయేల్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇమ్మానుయేల్ రాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గామాతఅనుగ్రహంతో నియోజక వర్గ ప్రజలు ఆరోగ్యంగా, గ్రామం పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సత్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దయ్యాల స్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి మహేష్, వైస్ ప్రెసిడెంట్ నమిండ్ల భాస్కర్, మహిళా అధ్యక్షురాలు కొట్టే స్వప్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, చిల్పూరు బీసీ మండల అధ్యక్షుడు బాలరాజు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు లవన్ కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సలీమ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రణధీర్, మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

○ సింగపురం ఇమ్మానుయేల్ రాజ్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ ఇటీవల మరణించిగా స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ రాజ్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గురువారం రవీందర్ నివాసానికి వెళ్లిన ఇమ్మానుయేల్ రాజ్, రవీందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు సింగపురం కుటుంబం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొంగటి శ్రీకాంత్, పోలు చంద్రయ్య, అఖిల్, శ్రీధర్, రాజేందర్, చార్లెస్, గడ్డం సురేష్, శ్రీపతి రాజేందర్, మోహన్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని
## పరామర్శించిన ఇమ్మానుయేల్ రాజ్



**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:** చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల యాదవరెడ్డి గుండెపోటు రావడంతో హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు, యువ నాయకుడు ఇమ్మానుయేల్ రాజ్ గురువారం పరామర్శించారు. యాదవరెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఇమ్మానుయేల్ రాజ్ పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీల ఫోరం స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య, జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను
## మరింత వేగవంతం చేయాలి



○ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన కొనుగోలు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు, ఇంకా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్లక్ష్మీపురం లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి ఎంతమంది చిన్నారులు వస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో విద్యుత్తు లైటు, ఫ్యానును ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## అణగారిణ కులాల అభ్యున్నతికి పాటుబడ్డ
## మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

○ ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే గారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయాన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పి సి సి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నందిమల్ల చంద్రమౌళి, జెడ్పిటిసిలు మాజీ ఎంపీపిలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన
## జే ఐ హెచ్ నాయకులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** జమాతే ఇస్లామీ హింద్ ( జేఐహెచ్ ) నాయకులు గురువారం స్థానిక జలగం నగర్ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ( బాలురు ) సందర్శించారు. జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా , ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ , ఖిలా అధ్యక్షుడు అబ్దుల్ మలిక్ లు పాఠశాలను సందర్శించి , పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ను కలుసుకొని విద్యార్థులకు అందజేస్తున్న భోజనం మంచినీరు విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి చదువులు ఎలా కొనసాగుతున్నాయి అనే అంశాన్ని ప్రస్తావిస్తూ మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను కూడా కలుసుకొని ఈ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరమైతే తమను సంప్రదించాలని సూచించారు.



## రైతు సదస్సులో స్టాల్స్ ను ప్రారంభించిన
## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** ఈనెల 30వ తేదీన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన రైతు సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ , జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గార్లతో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రైతు సదస్సులో పలు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ల ద్వారా అన్నదాతలకు, మహిళా సంఘం సభ్యులకు, నిరుద్యోగ యువతకు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారని ఆసక్తి గలవారు స్టాల్స్ ను సందర్శించి వారి వారి వివరాలను నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికారులు, వివిధ కంపెనీల యాజమాన్యం, బ్యాంకుల అధికారులు, ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు
## పెద్దమందడి విద్యార్థులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు** :పెద్దమందడి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శాంతన్న, ఫిజికల్ డైరెక్టర్ మన్యం యాదవ్ తెలిపారు. ఈనెల 6 వ తేదీన గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 14 బాలురు మరియు బాలికల సెలక్షన్లలో పాల్గొని, పెద్దమందడి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఆర్ .రేవతి, ఆర్ అంజలి 9వ తరగతి చదువుతున్న శివ శంకర్ ఎంపికయ్యారు. వీరు నవంబర్ 29,30, డిసెంబర్ 1 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మిత్రుని కుటుంబానికి బియ్యం అందజేత



**జఫర్గఢ్, తెలంగాణ ముచ్చట్లు:** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఇటీవల పడిశాల సోమయ్య మరణించగా వారి కుమారుడు రాజుతో కలసి 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50కిలోల బియ్యాన్ని అందజేసారు.కార్యక్రమంలో రియాజ్, శ్యామ్, రషీద్, మహి మూద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి



**జఫర్గఢ్,తెలంగాణ ముచ్చట్లు:** ధర్మపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆ దిశగా అందరూ చేయి చేయి కలిపినప్పుడే సాధ్యం ధర్మ పరిరక్షణ అవుతుందని ధర్మ జాగరణ జిల్లా సంయోజక్ సత్యనారాయణ వివరించారు.సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హిందూ చైతన్య రథయాత్ర గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని రామాలయంకు చేరుకుంది.ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం సత్యనారాయణ మాట్లాడుచూ.. సనాతన ధర్మ పరిరక్షణలో ప్రతి వ్యక్తి నడుంకట్టినప్పుడే దేశంలో శాంతిసౌభాగ్యం వెల్లివిరుస్తుందన్నారు. గతంలో ధర్మం నాలుగు పాదాల మీద నడించిందని పుస్తకంలో మనందరం చదువుకున్నామని, అలాంటి ధర్మం మళ్లీ నేటి సమాజంలో రావాలన్నారు. పురవీధుల గుండా నిర్వహించిన ఈ రథయాత్రకు విశేషమైన ఆదరణ లభించింది.ఈ కార్యక్రమంలో అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,బెలిదె హరిశంకర్ , బజ్జూరి నాగమ్మ,అంచూరి ధనలక్ష్మి,ఇమ్మడి భద్రయ్య, పాలకుర్తి సరోజన ,గందె సమత, ఇమ్మడి మాధవి పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల కోసం హిందువునంటే అనుమతించం

**డిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**



వేరే మత విశ్వాసాలను అనుసరిస్తూ.. కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందడానికే తమను తాము హిందువులుగా పేర్కొనడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇది రాజ్యాంగాన్ని మోసం చేయడమేనని పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాసు హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. కేవలం ఉద్యోగ ప్రయోజనాల కోసం ఆ మహిళ తాను హిందువునని పేర్కొనడాన్ని జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఆర్.మహాదేవన్‌ల ధర్మాసనం 21 పేజీల తీర్పులో తప్పుబట్టింది. ఇంకో కీలక అంశాన్ని కూడా తీర్పులో ప్రస్తావించింది. వేరే మతంలోకి మారాలనుకొనేవారు ఆ మతానికి చెందిన సిద్ధాంతాలను, సూత్రాలను, ఆధ్యాత్మిక ఆలోచనలను సంపూర్ణంగా విశ్వసించడం కీలకమని స్పష్టం చేసింది.

## ఆదివాసీ ప్రాంతాల్లో వంట గ్యాస్ వెతలకు

# పరిష్కారమేంటి..?

- ఇటీవల వంట నూనెల ధరలు పెరగడానికి కారణాలేంటి?
- ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటుంది..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :**సుదూర ప్రాంతాల్లోని కొండా కోనల్లో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజనులకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించడం, తిరిగి సిలిండర్లలో ఎల్ పీజీ గ్యాస్ నింపించుకునేందుకు పడుతున్న కష్టాలకు పరిష్కార చర్యలు ఏం తీసుకుంటున్నారని.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో గురువారం ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు ప్రశ్నను సంధిస్తూ.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం ద్వారా గిరిజనులకు ఏ మేరకు లబ్ధి చేకూరిందని అడిగారు. దీనికి కేంద్ర పెట్రోలియం, సహజవాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 2016 లో ఈ పథకం ప్రారంభించబడిందని.. వృద్ధ మహిళలు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల వారికి వంట గ్యాస్ సౌకర్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి ఉజ్వల యోజన ద్వారా దేశంలో 3.13 కోట్ల కనెక్షన్లు ఇవ్వగా..ఇందులో తెలంగాణలో మొత్తం 11.85 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినట్లు వివరించారు. తెలంగాణలో జిల్లాల వారీగా గణాంకాలను వెల్లడించగా .. ఇందులో ఖమ్మంలో 83,176 కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం లో 71,556మందికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. వీరి సౌకర్యార్థం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ షిప్ ల ద్వారా..ఎల్ పీజీ రీ ఫీలింగ్ వేగిరం చేశామని, సబ్సిడీని కొనసాగిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా.. సామూహిక అవగాహన శిబిరాలతో చైతన్య పరుస్తున్నామని వివరించారు.

వంట నూనె ధరల పెంపుతో సామాన్యులపై భారం.. ఇటీవల దేశంలో వంట నూనెల ధరలు పెరగడానికి కారణమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. వంట నూనెల ధరల పెంపుతో సామాన్యులు, చిరు వ్యాపారులపై భారం పడుతోందని పేర్కొన్నారు. దీనికి గాను.. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వంట నూనెల దేశీయ ఉత్పత్తి 57శాతం తగ్గిందని, దిగుమతుల కారణంగా ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ, దేశీయ ధరలను కేంద్ర ప్రభుత్వం నిషితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు వివిధ ఎడిబుల్ ఆయిల్ ల పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని రైతులకు అనుకూలంగా మార్చినట్లు తెలిపారు. వినియోగదారులు, రైతులు, వంటనూనె పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. ధరలు అందుబాటులోకి తెచ్చేందుకు విధానపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## రాయపూడి జైకర్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :**ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాసనగర్ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయపూడి జైకర్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు ఆయన మృతి పట్ల ఒక ప్రకటనలో మాజీ ఎంపీ నామ సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అంకిత భావంతో పని చేస్తూ, ఖమ్మం టౌన్ పార్టీ కార్యదర్శిగా ప్రజాసేవలో చురుకుగా పాల్గొన్న ఆయన, స్ఫూర్తిదాయక నాయకుడిగా గుర్తింపు పొందారని నామ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి జైకర్ క్రమశిక్షణతో కూడిన నాయకత్వానికి ప్రతీకగా తుది శ్వాస వరకు కొనసాగారన్నారు. జైకర్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## జర్నలిస్టు ఆడేపు సాగర్ అకాల మరణం



**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:** కాశిబుగ్గకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు ఆడేపు సాగర్ అకాల మరణం జరగడంతో జర్నలిస్టు వర్గాల్లో విషాదం నెలకొంది. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సాగర్, ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు.సాగర్ మృతదేహానికి వరంగల్ తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులు నివాళులు అర్పించారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం నుండి కాశిబుగ్గ వరకు జర్నలిస్టులు బైక్ ర్యాలీగా సాగర్ మృతదేహాన్ని తరలించి, పూలమాలలు వేసి స్మరించుకున్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) నేతలు మాట్లాడుతూ, సాగర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు తమ విధి నిర్వహణలో శారీరక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.

## పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చండి

- డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి
- ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ ను కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :**పాలేరు నియోజకవర్గ అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కోరారు. ఢిల్లీలో గురువారం రైల్వే ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి.. ఈ మేరకు విన్నవించారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్ గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గం మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు. రైతులు సారవంతమైన భూముల్ని కోల్పోతారని తెలిపారు. ప్రత్యామ్నాయ రైల్వే లైనే ఉత్తమంఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. కొత్త లైన్ పూర్తిగా పాలేరు నియోజకవర్గంలోంచే వెళ్తుండడంతో.. ఇక్కడ భూముల సేకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని, భారీ వ్యయంతో కూడిందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్ వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్తలైన్ నిర్మించాలని సూచించారు. మరిపెడ.. మోతే మీదుగా అయితే దూరం, వ్యయభారం తగ్గుతాయి..డోర్నకల్ మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గం మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం.. మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124కిలోమీటర్ల నుంచి 19కి.మీ.దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ కు వివరించారు. అలాగే.. భూసేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు.

పాలేరుకు బదులు.. ప్రత్యామ్నాయ రైల్వే మార్గం చూస్తాం..: హామీ ఇచ్చిన రైల్వే బోర్డు చైర్మన్ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. ఇచ్చిన వినతి, పాలేరు నియోజకవర్గంలో వందలాదిమంది ఇబ్బంది పడుతున్నారన్న వివరణతో రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీష్ కుమార్ స్పందించారు. తీవ్రంగా నష్టపరచనున్న కొత్త రైల్వే లైన్ పై పాలేరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని.. ఎంపీ సుదీర్ఘంగా, సవివరంగా తెలియజేయడంతో రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఇంతకుముందు అనుకున్న లైన్ పై.. పున: పరిశీలన చేస్తామని అన్నారు. కచ్చితంగా.. ఈ లైన్ కు బదులు.. ప్రత్యామ్నాయంగా ఎంపీ గారు సూచిస్తున్న.. డోర్నకల్ వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా కొత్త రైల్వే లైన్ ను నిర్మిస్తామని ఎంపీ రఘురాం రెడ్డి గారికి అభయమిచ్చారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించడం అంటే

# జ్ఞానం వైపు ప్రయాణం

- ప్రజా సంఘాలు

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**వరంగల్ జిల్లా ఖిల వరంగల్ మండలం శంభునిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ జయంతి సందర్భంగా అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి వారికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన డాక్టర్ కేడల ప్రసాద్, మహాత్ములకు నివాళులర్పించడం జ్ఞానం వైపు ప్రయాణించడమేనని, పూలే దంపతులు షేక్ ఫాతిమా సహాయంతో మొదటి మహిళా పాఠశాల స్థాపించి సమాజంలోని రుగ్మతలను తొలగించారని పేర్కొన్నారు. ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సలీం మాట్లాడుతూ, అట్టడుగు వర్గాలకు ఉచిత విద్య, వైద్యం అందించడం ద్వారా పూలే దంపతులు యువతకు ఆర్థిక స్వావలంబన కల్పించారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గద్దల కుమారస్వామి, ప్రముఖ గాయకుడు లింగాల ఇమ్మానియల్, సీపీయూఎస్ఐ పార్టీ కార్యదర్శి గద్దం శరత్, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మంద రమేష్, కళాకారుడు వల్లందాస్ ఏలీయా, సామాజిక కార్యకర్త డాక్టర్ బాస నరహరి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్

- మాజీ ఎంపీ నామ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :**మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

శుక్రవారం 29 –11–2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## బిర్యానీలో బొద్దింక

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నం. 3లోని ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ సంస్థకు చెందిన నితేశ్ రావుతో పాటు 12 మంది సిబ్బంది గురువారం రోడ్ నం. 3లోని బిర్యానీ వాలా రెస్టారెంట్‌కు వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు. వారికి సర్వ్ చేసిన బిర్యానీలో బొద్దింక కనిపించడంతో నితేశ్‌రావు తదితరులు హోటల్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు. ఏదో పొరపాటున బొద్దింక వచ్చింది.. అప్పుడప్పుడు ఇలా వస్తుంటాయి.. లైట్ తీసుకోండి అంటూ హోటల్ సిబ్బంది చెప్పడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. హోటల్ నిర్వాహకులను పిలిపించండి ఇదేం పద్ధతి అని ప్రశ్నించినా ఏమాత్రం పట్టించుకోకపోగా న్యూసెన్స్ చేస్తున్నారంటూ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసులు ఇరు వర్గాలకు సర్దిచెప్పారు. ఈ వ్యవహారంపై బాధితులు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగానికి ఫిర్యాదు చేశారు.

# మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జి.ఓ. విడుదల

మల్లంపల్లి,తెలంగాణ ముచ్చట్లు:

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లంపల్లి మండలాన్ని నూతన రెవెన్యూ మండలంగా ప్రకటిస్తూ జీవో (జనరల్ ఆర్డర్) విడుదలైంది.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జీవో విడుదల చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడిగా పాదయాత్ర చేస్తున్నప్పుడు, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, మల్లంపల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి, ఏడాది లోపే జీ.ఓ. విడుదల చేయడం జరగడంతో, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా మర్చిపోయింది, కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది తప్పకుండా నెరవేర్చుతుందని ఈ జీవో నిరూపిస్తోంది" అని చెప్పారు.మల్లంపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఈ జీవో ద్వారా ములుగు నియోజకవర్గం లోని గ్రామాలను కూడా నూతన రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# పేద వైద్య విద్యార్థుల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

పేద వైద్య విద్యార్థుల సంక్షేమానికి బీఎల్ఆర్ ట్రస్ట్ కృషి హర్షనీయమని హిందుపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్, నాచారం డివిజన్ పరిధిలోని హైపర్ మార్ట్ ప్రారంభోత్సవంలో నందమూరి బాలకృష్ణ, బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నలుగురు పేద వైద్య విద్యార్థుల చదువుల నిమిత్తం బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫీజులకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ, పేద వైద్య విద్యార్థులకు ఫీజులను మొత్తం బీఎల్ఆర్ ట్రస్ట్ చెల్లించడం అభినందనీయమని, వైద్య విద్యార్థులకు బాసటగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిలబడటం హర్షనీయమన్నారు.



## చరిత్ర మలుపు తిరిగిన రోజు ..

# నేడు దీక్షా దివస్

- **బసవతారకం వైద్యశాల సర్కిల్ నుంచి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు.**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

గ్రేటర్‌వ్యాప్తంగా శుక్రవారం దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహిం చేందుకు గ్రేటర్ బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమయ్యారు. నియోజక వర్గాల వారీగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నిమ్స్ వైద్యశాలలో 2వేల మందికి పండ్లు పంపిణీ చేయనున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, దీక్షా దివస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి పొన్నాల లక్ష్మయ్య, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేయనున్నారు. అలాగే ఒక్కొక్క నియోజకవర్గం నుంచి 2వేల మంది తరలిరానుండగా, బైక్‌లపై ర్యాలీగా బసవతారకం దవాఖాన సర్కిల్ వరకు చేరుకొని.. అక్కడి నుంచి సాయంత్రం 4 గంటల సమయంలో పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకుంటారు. తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తలసాని పిలుపునిచ్చారుతెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టేందుకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఉద్యమ సారథి, మాజీ సీఎం కేసీఆర్ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమని, దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో శుక్రవారం దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నామన్నారు.తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మాజీ సీఎం కేసీఆర్.. రాష్ట్రాన్ని కూడా అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ఉద్యమకారులు తరలిరావాలని కోరారు. ర్యాలీగా తెలంగాణ భవన్‌కు వెళ్లాల్సి ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్పొరేటర్లు, డివిజన్ బీఆర్ఎస్ నేతలు, ముఖ్య నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ రెండో దశను విస్తరించాలి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

మెట్రో రైల్ రెండో దశను విస్తరించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బేగంపేటలోని మెట్రో రైల్ కార్యాలయంలో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి ఎమ్మెల్యే గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మెట్రో రైల్ రెండో దశలో 105 కిలో మీటర్లు విస్తరించాలన్నారు. జేబీఎస్ నుంచి మేడ్చల్ 20 కిమీ, జేబీఎస్ నుంచి శామీర్‌పేట 22 కిమీ, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ 22 కిమీ, బోయిన్‌పల్లి నుంచి గండి మైసమ్మ 21 కిమీ, తార్నాక నుంచి కీసర 20 కిలోమీటర్ల కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు. మెట్రో రైల్‌ను విస్తరించడం ద్వారా నగరం మొత్తం సమతుల్యంగా అభివృద్ధి చెందడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తప్పుతాయన్నారు. రెండో దశ విస్తర్ణం కోసం సర్వే నిర్వహించి ప్రజలకు మెట్రో రైల్ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.



# ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డిని కేసీఆర్ గురువారం ఘనంగా సతారించారు. 85 ఏండ్ల శ్రీనివాసరెడ్డికి కేసీఆర్ వద్దే ఉండాలని ఉన్నా పిల్లల మాట కాదనలేక వారితో కలిసి అమెరికా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తనతో కలిసి పనిచేసిన ఆత్మీయుడిని కేసీఆర్ ఎర్రవల్లిలోని తన నివాసానికి పిలుచుకొని కుటుంబ సమేతంగా ఆత్మీయంగా సత్కరించారు. కేసీఆర్ ఆత్మీయ రూపానికి, అవ్యాజ్యమైన ప్రేమకు తార్కాణమిది. తమ 25 ఏండ్ల ప్రయాణంలో చోటుచేసుకున్న పరిణామాల కలబోత ఇది. తన సన్నిహితుడు తనను వీడిపోతున్న సున్నితమైన సందర్భంలో అతి సున్నితమైన కేసీఆర్ మనసు చలించిపోయింది. 'శీనన్నా' అని పిలుచుకునే తన ఆత్మీయ మిత్రుడు దూరమైతున్నడని తెలిసి కేసీఆర్ ఒకింత రందిపడ్డారు. తాను పుట్టి పెరిగిన నేలను, కేసీఆర్ ఉద్యమంతో కలిసి నడిచి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, తన దేశాన్ని, తన బంధువులను, మిత్రులను, అభిమానులను మరీ ముఖ్యంగా తన ఆత్మబంధువు కేసీఆర్‌ను విడిచి వెళ్లాల్సి వస్తుండటంతో శ్రీనివాస్‌రెడ్డి మనసు బరువెక్కింది.



# మహారాష్ట్ర ముఖ్యమంత్రి!





ముంబై, తెలంగాణ ముచ్చట్లు

ఫడ్నవీస్‌ను సీఎం చేస్తే దూరమవుతారని భయంసీఎం ఎంపిక ప్రకటన ఆలస్యానికి కారణమిదే! మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కు అవకాశం ఇవ్వాలని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నప్పటికీ అధికారిక ప్రకటనకు మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నది. మరాఠాల్లో వ్యతిరేకత వస్తుందనే ఆందోళననే ఇందుకు కారణమని తెలుస్తున్నది. మరాఠా అయిన ఏక్‌నాథ్ షిండేను సీఎం పదవి నుంచి తప్పించి బ్రాహ్మణుడైన ఫడ్నవీస్‌కు అవకాశం ఇవ్వడం వల్ల మరాఠాల్లో అసంతృప్తి నెలకొంటుందేమో అని బీజేపీ భావిస్తున్నది. ఫడ్నవీస్‌ను 'మరాఠా వ్యతిరేకి'గా పలుమార్లు మరాఠా నాయకుడు మనోజ్ జరాంగే అభివర్ణించడం, ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేల్లో మెజారిటీ సభ్యులు మరాఠాలే కావడం కూడా ఇందుకు కారణాలని తెలుస్తున్నది. మరోవైపు సీఎం ఎంపికకు సంబంధించి చర్చించేందుకు షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఢిల్లీలో గురువారం రాత్రి సమావేశం అయ్యారు.సీఎం పదవితో పాటు సగం మంత్రి పదవులను బీజేపీ తీసుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మిగతా సగం పదవులను శివసేన, ఎన్సీపీకి కేటాయించనున్నది. షిండే నేతృత్వంలోని శివసేనకు 12 మంత్రి పదవులు దక్కనున్నట్టు తెలుస్తున్నది.మహా వికాస్ అఘాడీ ఓటమికి కాంగ్రెస్ పార్టీ అతి విశ్వాసం, వైఖరే కారణమని శివసేన(యూబీటీ) అంతర్మథనం చెందుతున్నది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ 103 స్థానాల్లో పోటీ చేసి కేవలం 16 స్థానాల్లో గెలిచింది. శివసేన(యూబీటీ) 89 స్థానాల్లోనే పోటీ చేసినా 20 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ తక్కువ స్థానాలను తీసుకొని ఉంటే ఫలితాలు అనుకూలంగా ఉండేవని శివసేన నేతలు అంటున్నారు. 'లోక్‌సభ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అతివిశ్వాసంతో ఉంది. సీట్ల పంపకాల్లో ఆ పార్టీ వైఖరి మాకు నష్టం చేసింది. సీఎం అభ్యర్థిగా ఉద్ధవ్‌ను ప్రకటించి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి' అని శివసేన(యూబీటీ) నేత అంబదాస్ దన్వే పేర్కొన్నారు.

# ఉభయ సభలలో విపక్షాల నిరసనలు



డిల్లీ,తెలంగాణ ముచ్చట్లు

భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై విపక్షాలు నిలదీస్తూ నిరసనలు వ్యక్తం చేయడంలో గురువారం పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించిపోయాయి. అదానీ, సంభల్ ఘటనలపై చర్చకు పట్టు.. శుక్రవారానికి పార్లమెంట్ వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 28: భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై విపక్షాలు నిలదీస్తూ నిరసనలు వ్యక్తం చేయడంలో గురువారం పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించిపోయాయి. దీంతో లోక్‌సభ, రాజ్యసభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి. సంభల్‌లో మసీదు సర్వే సందర్భంగా హింసకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు సభాపతి స్థానం వద్దకు వచ్చి నినాదాలు చేశారు.సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్న కాంగ్రెస్, దాని మిత్రపక్షాల చర్యలను పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. కొన్ని అంశాలపై సభలో చర్చించడానికి, వక్ఫ్ సవరణ బిల్లుపై వేసిన జాయింట్ కమిటీ గడువును పొడిగించడానికి తాము అంగీకరించినా విపక్షాలు నిరసనలు తెలుపుతున్నాయని ఆయన ఆరోపించారు. విపక్షాలు తమ నిరసనలు కొనసాగించడంతో సభాపతి స్థానంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎంపీ కృష్ణప్రసాద్ సభను వాయిదా వేశారు. అంతకుముందు వక్ఫ్ సవరణ బిల్లుపై వేసిన జాయింట్ కమిటీని వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశం వరకు పొడిగిస్తూ లోక్‌సభలో తీర్మానాన్ని ఆమోదించారు. ప్రశ్నోత్తరాల సమయం కూడా విపక్ష సభ్యుల గందరగోళం మధ్య కొనసాగింది.

కింది స్థాయి కోర్టుల్లో 4.53 కోట్ల పెండింగ్ కేసులు గత 11 నెలల కాలంలో జిల్లా, సబార్డినేట్ న్యాయస్థానాల్లో 9 లక్షలకు పైగా పెండింగ్ కేసులు ఉన్నట్టు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాలె గురువారం రాజ్యసభలో తెలిపారు. అలాగే ఈ ఏడాది జనవరి 1 నాటికి మొత్తం 4.44 కోట్ల కేసులు ఉన్నాయని, నవంబర్ 15తో కలుపుకుని మొత్తం 4.53 కోట్ల కేసులున్నట్టు మంత్రి వివరించారు. సబార్డినేట్, జిల్లా కోర్టుల్లో 5 వేలకు పైగా జడ్జీ పోస్టులు, దేశంలోని 25 హైకోర్టుల్లో మొత్తం 360 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇక సుప్రీం కోర్టులో మొత్తం 34 జడ్జీలకు ప్రస్తుతం 32 మంది ఉన్నారని ఆయన తెలిపారు.1.12 కోట్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కారం గత ఐదేండ్ల కాలంలో 1.12 కోట్ల ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినట్టు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పీజీపోర్టల్. జీవోవీ.ఇన్‌లో 20202024 సంవత్సరాల మధ్య 1,12,30,957 ఫిర్యాదులను పరిష్కరించామని, ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు రికార్డు స్థాయిలో అధికంగా 23,24,323 పరిష్కరించినట్టు వివరించారు.అంగన్వాడీ బాలల్లో ఎదుగుదల సమస్య అంగన్వాడీల్లో నమోదైన ఐదేండ్ల లోపు వయసు గల బాలలు ఎదుగుదల సమస్యను ఎదుర్కొంటున్నారు. కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ తెలిపిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా అంగన్వాడీల్లో 7.54 కోట్ల మంది ఐదేళ్ల లోపు వయసుగల బాలలు ఉన్నారు. వీరిలో 38.9 శాతం మంది వయసుకు తగిన ఎత్తు ఎదగలేదు. 17 శాతం మంది తక్కువ బరువు, 5.2 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. పోషకాహార లోపం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయి.

## ప్రియాంక గాంధీ ప్రమాణ స్వీకారం

కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె సోదరుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర నేతలు వెంట రాగా తొలిసారిగా సభలో అడుగుపెట్టారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. నాందేడ్ ఎంపీగా నెగ్గిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రియాంక గాంధీ ఎంపీగా ఎన్నికవ్వడంతో ఒక తల్లి, ఆమె ఇద్దరు బిడ్డలు ఒకేసారి ఎంపీలుగా ఉన్న అరుదైన ఘటన పార్లమెంట్‌లో చోటు చేసుకుంది.




## ఆర్టీఏ కార్యాలయంలో

# టాలీవుడ్ స్టార్ హీరో

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జున ఈరోజు ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సందడి చేశారు. ఇటీవలే ఆయన ఒక హైఎండ్ లగ్జరీ కారును కొనుగోలు చేశారు. కొత్త కారు రిజిస్ట్రేషన్ కోసం ఆయన ఆర్టీఏ కార్యాలయానికి వచ్చారు. అధికారుల సమక్షంలో ఫొటో దిగి రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేశారు. మరోవైపు, నాగార్జున వచ్చారనే విషయం తెలుసుకుని అక్కడకు పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. నాగార్జునతో సెల్ఫీ దిగేందుకు వారు పోటీ పడ్డారు.



## శాంతిభద్రతలను రక్షించడంలో

# ప్రభుత్వం పూర్తిగా విఫలం

నేషనల్, తెలంగాణ ముచ్చట్లు

బంగ్లాదేశ్‌లో హిందువుల మీద దాడులు, ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు బ్రహ్మచారి అరెస్ట్‌పై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను రక్షించడంలో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. సనాతన వర్గానికి చెందిన ఆధ్యాత్మికవేత్తను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును పరోక్షంగా ప్రస్తావించారు.తాజాగా చిట్టగాంగ్‌లో హిందూ దేవాలయంపై దాడి జరిగిందని, వివిధ ప్రార్థనాలయాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. దేశంలో మతస్వేచ్ఛను కాపాడాలని, అన్ని వర్గాల ప్రజల జీవితాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలపై షేక్ హసీనా ఆందోళన వ్యక్తం చేశారని అవామీ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది.అవామీ నేతలను చంపేశారని, ఇప్పుడు దాడులకు పాల్పడుతున్నారని, వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తాత్కాలిక ప్రభుత్వం అరాచక చర్యలను తాను ఖండిస్తున్నట్లు షేక్ హసీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా తన పదవిని వదులుకొని బంగ్లాదేశ్ వీడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల కోసం పాకులాట

**తెలంగాణ, తెలంగాణ ముచ్చట్లు**

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా మండలి పదవుల కోసం పోటీ పెరుగుతోంది. నాలుగు నెలల ముందు నుంచే ఎమ్మెల్సీ పదవుల కోసం పార్టీలో లాబీయింగ్ మొదలైంది. వచ్చే ఏడాది మార్చి 29 నాటికి ఐదు ఎమ్మెల్సీ పదవుల గడువు ముగియనుండడంతో వారి స్థానంలో కొత్తవారిని భర్తీ చేయాల్సి ఉంది. నాలుగు ఎమ్మెల్సీ పదవులు కాంగ్రెస్‌కు దక్కనుండటంతో పార్టీకి విధేయులుగా ఉన్నవారికే అవకాశమిచ్చే దిశలో రాష్ట్ర నాయకత్వం కసరత్తు చేస్తోంది.

**ప్రత్యేక దృష్టి సారించిన నాయకత్వం**

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు చెందిన సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరిసుభాష్ రెడ్డి, యగ్గే మల్లేష్, ఎంఐఎంకు చెందిన మీర్జా రియాజ్ ఉల్‌హుస్సేన్‌ల పదవీకాలం వచ్చే మార్చి 29తో ముగియనుంది. మరోవైపు రెండు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ పదవులు ఖాళీ కానున్నాయి. అయితే ఆ మూడు పోటీ చేసి గెలవాల్సి ఉంటుంది. ఎమ్మెల్యే కోటా కింద మాత్రమే నామినేటెడ్ ఎమ్మెల్సీల ఎంపిక జరుగుతుంది. అసెంబ్లీలో బలాబలాల దృష్ట్యా కాంగ్రెస్‌కి 4, బీఆర్ఎస్‌కి 1 దక్కుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ ఎమ్మెల్సీల భర్తీపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక దృష్టిసారించింది.




ఎమ్మెల్సీ పదవుల కోసం పార్టీలో ఆశావహుల సంఖ్య భారీగా ఉన్నా, విధేయులకే పదవులు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడ్డాక అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చేందుకు సీఎం, పీసీసీ హోదాలో ప్రతిపాదన చేసినా పార్టీ హైకమాండ్ వద్ద జరిగిన మార్పులు, చేర్పుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు.

అవకాశం ఇవ్వమని కోరుతున్నారు : మార్చిలో ఖాళీ అయ్యే పదవుల్లో ఆయనకి అవకాశం లభిస్తుందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. మైనార్టీల్లో ఐదారుగురు పోటీ పడుతున్నా సీఎంకు అత్యంత సన్నిహితుడైన ఫయూమ్ ఖురేషికి ఇచ్చే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి ఒక ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల టికెట్ల వేళ టికెట్ కోల్పోయి, బీసీ సామాజికవర్గానికి టికెట్ ఇచ్చి గెలుపుకోసం కృషి చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలని కోరుతున్నారు.

**ఎమ్మెల్సీ సీట్ల భర్తీపై కాంగ్రెస్ కసరత్తు - తెరపైకి ఆ ఆరుగురి నేతల పేర్లు**

హుస్నాబాద్ నుంచి టికెట్ ఆశించి భంగపాటుకు గురైన ప్రవీణ్‌రెడ్డి ఆ తర్వాత ఎంపీగా టికెట్ పొందలేక పోయారు. ఆయనకి ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇంకోకటి మహిళకు ఇవ్వాల్సి వస్తే ఓబీసీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితకు ఇచ్చే అవకాశం ఉందని పార్టీలో ప్రచారం సాగుతోంది. గోషామహల్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన ముదిరాజ్ సామాజిక వర్గానికి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నారు. కానీ ఆమె ఓడిపోయిన జాబితాలో ఉండడంతో ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఆ స్థానం ఎమ్మెల్సీలపై చర్చ :**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై కొన్నిరోజులుగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి సహా సీనియర్ నాయకులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం విధేయులుగా ఉన్నవారికే అవకాశం ఇచ్చే యోచనలో పీసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. కష్టపడి పనిచేన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ భరోసా ఇస్తున్నారు. గ్రాడ్యుయేషన్ కోటాకింద ఎంపికైన జీవన్‌రెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ కోటా కింద ఎంపికైన అలుగుబెల్లి నర్సిరెడ్డి, కుర్ర రఘుమోత్తమ్‌రెడ్డి పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఆ పదవుల భర్తీపై మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సమావేశం కానున్నారు.



## ఐటీ ఉద్యోగం చేస్తూనే సోషల్ సర్వీస్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ఉరుకుల పరుగుల జీవితంలో సమయమంతా ఉద్యోగానికి సరిపోతుందనేది అపోహ మాత్రమే. ఎందుకంటే, చాలామంది యువత కొలువులు చేసుకుంటూనే సమాజానికి సేవచేసే కార్యక్రమాల్లో మమేకం అవుతున్నారు. ఆ యువకుడు సైతం అదే పనిలో పడ్డాడు. ఐటీ కొలువు చేస్తున్నా అందులో కావాల్సినంత ఆత్మసంతృప్తి దొరకలేదు. దీంతో వీటీవీవో అనే సేవా సంస్థను ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. మరి, ఆ సాఫ్ట్‌వేర్ సర్వీస్‌మెన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఏంటో ఈ స్టోరీలో చూసేయండి.వేలాది మంది యువతను భాగం చేసుకుని : సేవ చేయాలనే ఆలోచన ఉండాలే కానీ చేసేందుకు మార్గాలు అనేకం. అందులో భాగంగానే ఈ యువకుడు 15 రకాల సేవ కార్యక్రమాల్లో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. 'ద వాలంటీర్స్' అనే సేవా సంస్థను ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. తానొక్కడే కాకుండా వేలాది మంది యువతను అందులో భాగస్వామ్యం చేస్తున్నాడు.ఈ యువకుడి పేరు సురేంద్రన్ మురుగానంద కృష్ణన్. తమిళనాడులో పుట్టి, కర్ణాటకలో పెరిగాడు. ప్రస్తుతం బెంగుళూరులోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నప్పటి నుంచి తోటివారికి సాయపడే తపన ఈ యువకుడిది. అలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం మొదలు పెట్టాడు. అయితే, ఎక్కువ సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేయాలంటే ఓ సంస్థను ఏర్పాటు చేస్తే బాగుందని వీటీవీవో ద వాలంటీర్ పేరుతో సేవా సంస్థను ప్రారంభించాడు. రెండేళ్లలో 2500 యూనిట్ల రక్తం సేకరణ : వీటీవీవో స్థాపించిన వెంటనే సేవా కార్యక్రమాలు చేయడంలో నిమగ్నమయ్యాడు సురేంద్రన్. దాతల నుంచి రక్తం, ప్లేట్‌లెట్‌లు సేకరించడం, మూగజీవాలను సంరక్షించడం, చిన్నపిల్లలకు, వృద్ధులకు సేవలందించం వంటి 15 రకాల కార్యక్రమాలు నిర్వహించాడు. ఈ రెండేళ్లలో 2500 యూనిట్ల రక్తం సేకరించాడు. సురేంద్రన్ చేస్తున్న కార్యక్రమాలు పలువురికి నచ్చడంతో ఇతనితో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చారు. సేవా కార్యక్రమం చేయడానికి కొన్ని నెలల ముందే సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తాడు సురేంద్రన్. యువతను భాగస్వామ్యం చేసేలా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తాడు. ఇప్పటికే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాడు. ఈ కార్యక్రమాల్లో స్థానికులతో పాటు వందలాది వీటీవీవో వాలంటీర్లు భాగస్వామ్యం అవుతున్నట్లు చెబుతున్నారు.



## త్వరలో వివాహం ప్రేమించిన వాడితో వెళ్లిపోయిన యువతి

**నాగర్‌కర్నూల్, తెలంగాణ ముచ్చట్లు**

త్వరలో వివాహం జరగబోయే ఓ యువతి ప్రేమించిన యువకునితో పారిపోయిన ఘటనలో యువతి కుటుంబ సభ్యులు యువకుని ఇంటిపై దాడి చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది.పదర మండలం ఉడిమిళ్లలో మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు, పోలీసుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి ఉడిమిళ్ల గ్రామానికి చెందిన ఎనుపోతుల శేఖర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ యువతి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. డిసెంబరు 12న అమ్మాయికి ఇతర గ్రామానికి చెందిన యువకునితో పెళ్లి నిశ్చయమైంది. విషయం తెలుసుకున్న యువకుడు యువతిని తీసుకుని పారిపోయారు.దీంతో ఒక్కసారిగా కోపోద్రిక్తులైన యువతి కుటుంబ సభ్యులు స్వామి, సక్కు, భారతి, సోమ్లు, దేవి, హన్మంతు శేఖర్ కుటుంబానిపై మంగళవారం రాత్రి దాడికి దిగారు. శేఖర్ సోదరుడు రామాంజనేయులుపై దాడి చేస్తుండగా అడ్డొచ్చిన తల్లి చంద్రకళను విచక్షణా రహితంగా కొట్టారు. జుట్టు పట్టుకుని సుమారు 100 మీటర్ల దూరం లాక్కుంటూ వెళ్లారు. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.చుట్టుపక్కల వారు అప్రమత్తమై జోక్యం చేసుకొని ఆమెను రక్షించి పక్కకు తప్పించారు. ఆవేశంలో ఉన్న యువతి ఫ్యామిలీ మెంబర్లు యువకుని ఇంటి వద్దకు వెళ్లి తలుపులు, సామగ్రి, ట్రాక్టరు ధ్వంసం చేశారు. బాధితురాలు ప్రస్తుతం అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై బాధితురాలి బంధువు శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామాన్ని సందర్శించి బాధ్యులపై కేసు నమోదుచేసినట్లుగా సీఐ శంకర్‌నాయక్ తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి..

## ఎమ్మెల్సీ వాణీదేవి సూచన



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. విద్యార్థులు అర్ధాంతంగా ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి.. ఎమ్మెల్సీ వాణీదేవి సూచన రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. విద్యార్థులు అర్ధాంతంగా ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని విమర్శించారు.ఆర్ఎస్ పాలనలో గురుకులాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని సురభివాణీ దేవి అన్నారు. అలాంటి గురుకులాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకీ దిగజారడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

### పర్యావరణంపై ప్రేమ ఉంటే..

## ఈ జాబ్స్ మీ కోసమే!




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ప్రస్తుతం ఉన్న పలు రకాలైన ఉద్యోగాల్లో కొన్నింటి ద్వారా ఏదో ఒక రకంగా పర్యావరణానికి హాని జరిగే అవకాశాలు ఉండొచ్చు. కానీ ఇటువంటి అవకాశాలు కచ్చితంగా లేకుండా పూర్తిగా పుడమికి మేలు చేసేలా దోహదపడుతూ సహజ వనరులను కాపాడే ఉద్యోగాలను గ్రీన్ జాబ్స్ అంటున్నారు. ప్రస్తుతం వీటిలో నిపుణులకు చాలా డిమాండ్ ఉంది. ఇప్పటికే పలు పరిశ్రమలు తక్కువ వాతావరణ మార్పులకు కారణమయ్యే విధానాలనే ఎంపిక చేసుకుంటున్నాయి. పని తీరు, ఉత్పత్తులను పర్యావరణ హితంగా ఉండేలా మార్చుకుంటున్నాయి. మళ్లీ ఉపయోగించుకునే వనరులను వాడటం, తక్కువ వనరులతో ఎక్కువ ఫలితాలు వచ్చేలా నూతన ప్రయత్నాలు, కొత్త ఆలోచనలు చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలో కొత్తగా జాబ్ మార్కెట్ లో అడుగుపెట్టే వారిని గ్రీన్ రంగంలోని కొలువులు ఆకర్షిస్తోంది. సహజ వనరుల వినియోగం తగ్గించి క్లీన్ ఎనర్జీని తయారు చేసే పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ వాహనాలు తయారు చేసే పరిశ్రమలు.. ఇటువంటి వాటిలో ఉండే ఉద్యోగాలను గ్రీన్ కెరియర్లుగా అంటున్నారు. పర్యావరణ హితంగా ఉండే ఉద్యోగాల్లో అగ్రికల్చర్ స్పెషలిస్టులు, ఎన్విరాన్‌మెంట్ టెక్నీషియన్లు, గ్రీన్ కన్‌స్ట్రక్షన్ మేనేజర్స్, విండ్ టర్బైన్ సోలార్ ప్యానెల్ టెక్నీషియన్లు, న్యూక్లియర్ ఇంజినీర్స్ ఇలా ఇంకా చాలా రకాలైన ఉద్యోగాలు ఉంటున్నాయి.

**ప్రభుత్వ రంగంలోనూ..**

ప్రస్తుతం దేశంలో నేషనల్ సోలార్ మిషన్, స్మార్ట్ సిటీ మిషన్ వంటి పలు పథకాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇటువంటి వాటికి గ్రీన్ స్కిల్క్ ఉన్న నిపుణులు చాలా అవసరం అవుతున్నారు. దేశంలో గ్రీన్ జాబ్ సెక్టార్ కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం ఇది మిగతా ప్రపంచంతో భారత ఆర్థిక, పర్యావరణ ప్రణాళిక వ్యూహాల్లో ఒక భాగం. ప్రపంచం గ్లోబల్ సవాళ్లు ఎదుర్కొనేకొద్దీ, జీవవైవిధ్యం, సహజ వనరులు తగ్గిపోవడం వంటి జరిగేకొద్దీ గ్రీన్ కెరియర్లు మరింత అవసరం పడుతుంది. ఇవి పర్యావరణం పట్ల సానుకూలంగా పనిచేస్తాయి. సస్టెయినబుల్ అగ్రికల్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, వేస్ట్ మేనేజ్‌మెంట్, రిసోర్స్ కన్జర్వేషన్ పలు విధాలుగా పర్యావరణానికి మంచి చేస్తాయి. 2070 కల్లా సున్నా కర్బన ఉద్గారాల దిశగా భారతదేశం పయనిస్తోంది.




### మోడల్ మార్కెట్లు

## ఇక ప్రైవేట్‌కు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

గ్రేటర్‌లో మోడల్ మార్కెట్లను ఇతర అవసరాల పేరిట ప్రైవేట్ పరం చేసే పనిలో ఉన్నారు. వాస్తవంగా అందుబాటులోకి వచ్చిన చోట స్థానికులకు సూపర్‌మార్కెట్లలా ఈ మోడల్ మార్కెట్లు ఉపయోగపడాలి. కానీ మోడల్ భవనాలను ఏకంగా సీఎస్ఆర్ కింద ఫౌండేషన్లకు అప్పగిస్తున్నారు. గ్రేటర్‌లో మోడల్ మార్కెట్లను ఇతర అవసరాల పేరిట ప్రైవేట్ పరం చేసే పనిలో ఉన్నారు. వాస్తవంగా అందుబాటులోకి వచ్చిన చోట స్థానికులకు సూపర్‌మార్కెట్లలా ఈ మోడల్ మార్కెట్లు ఉపయోగపడాలి. కానీ మోడల్ భవనాలను ఏకంగా సీఎస్ఆర్ కింద ఫౌండేషన్లకు అప్పగిస్తున్నారు. ఇప్పటికే సీఎస్ఆర్ కింద డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్‌కు మోడల్ మార్కెట్ భవనాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏడాది పాటు అప్పగించారు.స్కిల్లింగ్ అండ్ లివ్లీహుడ్ ప్రోగ్రాం కింద స్లమ్స్‌లోని పేద మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆయా అంశాల్లో తగిన శిక్షణతో నైపుణ్యం కల్పించడంతో పాటు వారికి ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు లభించేలా, ఉపాధి పొందేలా సహకరిస్తామని సదరు ఫౌండేషన్ జీహెచ్ఎంసీకి తెలియజేసింది.తాజాగా ఖైరతాబాద్ జోన్ మెహిదీపట్నం సర్కిల్ మల్లేపల్లి మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను సీఎస్ఆర్ కింద లైట్‌హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లివ్లీహుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ నిర్వహించుకునేందుకు ఒక సంవత్సర కాలం పాటు మార్కెట్‌ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంవోయూ చేసుకునేందుకు బుధవారం స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 6వ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.



## కేసీఆర్ అంటే నమ్మకం.. రేవంత్ అంటే అమ్మకం..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కండకావరంతో వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ తీరుతో అన్ని వర్గాల ప్రజలు రోడ్డెక్కుతున్నారని తెలిపారు. ఇదేనా ప్రజా పాలన? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కండకావరంతో వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ తీరుతో అన్ని వర్గాల ప్రజలు రోడ్డెక్కుతున్నారని తెలిపారు. ఇదేనా ప్రజా పాలన? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పోలీసులు ఎప్పుడూ రోడ్డెక్కలేదని గుర్తుచేశారు. గురుకులాల్లో 11 నెలల్లోనే 48 మంది విద్యార్థులు చనిపోయారని తెలిపారు. స్వపక్షం నుంచి విపక్షం వరకు అందర్నీ రేవంత్ రెడ్డి వేధిస్తున్నారని ఆరోపించారు. హింసించే 23వ రాజు పలకేశిగా రేవంత్ రెడ్డి మారారని విమర్శించారు.ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ పాలన అని హరీశ్‌రావు విమర్శించారు. అధికారుల మీద ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. శ్రీలంక తీరుగా రేవంత్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని జోస్యం చెప్పారు. ప్రజలతో, కేసీఆర్‌తో పెట్టుకున్నోళ్లు ఎవరూ నిలబడలేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు తెలంగాణలో టీడీపీకి తాళం వేసి వెళ్లిపోయారని తెలిపారు. రేపు చిట్టినాయుడి పరిస్థితి కూడా అదేనని అన్నారు. వెళ్లిన దగ్గరల్లా దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్టేశాడని పేర్కొన్నారు. రైతుల్ని రాజుల్ని చేసిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఒకే ఒక్క బూతుల సీఎం రేవంత్ రెడ్డి అని జీవన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ తీరుతో లగచర్ల నుంచి దిలావర్‌పూర్ వరకు రైతుల తిరుగుబాటు జరుగుతుందని చెప్పారు. కాల్చడం, కూల్చడం, పేల్చడం రేవంత్ రెడ్డి ప్రత్యేకత అని విమర్శించారు. రేవంత్ ముసలోళ్ల పింఛన్‌లు కూడా మూడు నెలలు మింగిండని అన్నారు. కేసీఆర్ అంటే నమ్మకం, రేవంత్ రెడ్డి అంటే అమ్మకమని ప్రజలు అంటున్నారని తెలిపారు. గ్రామం ఏదైనా కాంగ్రెస్ సర్కార్‌పై సంగ్రామమే అని వ్యాఖ్యానించారు. ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో పాడిపంటలతో విలసిల్లితే.. రేవంత్ పాలనలో అగ్నిమంటలు ఎగసిపడుతున్నాయని అన్నారు.కేసీఆర్ కుటుంబం ఫైటర్ కుటుంబమని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ సోదరులు రాష్ట్రాన్ని నాలుగు ముక్కలుగా పంచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఎవరికి వారు దండుకుంటున్నారని తెలిపారు. మూసీ మురికి నీళ్లను కూడా వదిలని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు



## మాజీ ఎమ్మెల్యే చిట్టెం ముందస్తు అరెస్ట్

**మద్దూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు**
**పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు**
**మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**
**పలువురు బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు**

**నారాయణపేట, తెలంగాణ ముచ్చట్లు**

మాజీ ఎమ్మెల్యే చిట్టెం ముందస్తు అరెస్ట్ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం మరోసారి ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై మక్తల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్సలు పొందుతున్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ కార్యకర్తల ఆందోళన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం మరోసారి ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై మక్తల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్సలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాగనూర్ వెళ్తారని, విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తారని అనుమానంతో మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో ఆయన్ని ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం ఆ నారాయణపేట జిల్లా కేంద్రానికి అటు నుంచి మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టు అయిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఫోన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాగనూరు పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి తీవ్ర అస్వస్థతకు గురై మక్తల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి వారి ఆరోగ్యం కుదుటపడే వరకు దవాఖానలోనే ఉండడం జరిగిందన్నారు. బుధవారం మాగనూరుకు ఎక్కడ వెళ్తారో అని పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రభుత్వ ఆదేశాల మేరకు తెల్లవారు జామున అరెస్టు చేసి ఆ స్టేషన్ ఈ స్టేషన్ తిప్పుకుంటూ చివరకు మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రశ్నిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతును నొక్కాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. అరెస్టు చేసినంత మాత్రానా భయపడేది లేదని, విద్యార్థులకు మద్దతు గా ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెంతోపాటు బీఆర్ఎస్ నాయకులు చిన్నహనుమంతు, రాజుల ఆశిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహులు గౌడ్‌ను కూడా ముందస్తు అరెస్టు చేసి మక్తల్ నియోజకవర్గంలోని నర్వ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం అక్రమ అరెస్టును నిరసిస్తూ మక్తల్‌తోపాటు అమరచింత మండలకేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు నిర్వహించారు. మక్తల్‌లో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లోకి ఎక్కించి పోలీస్‌స్టేషన్ తరలించారు.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# స్మితా సబర్వాల్ కు కొత్త బాధ్యతలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కొత్త బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక కార్యదర్శిగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ సెక్రటరీగా విధులు నిర్వహించగా.. 20 రోజుల క్రితం పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు ఆమెను రాష్ట్ర యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతి శాఖ కార్యదర్శిగా బదిలీ చేయగా.. బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. మొన్నటి వరకు ఎన్నికల అబ్జర్వర్‌గా స్మిత అక్కడే ఉన్నారు. మహారాష్ట్రలోని బుల్డానా, మల్కాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎలక్షన్ జనరల్ అబ్జార్వర్‌గా కేంద్ర ఎన్నికల సంఘం ఆమెను నియమించింది. దీంతో.. సుమారు నెల రోజులుగా స్మితా సబర్వాల్ మహారాష్ట్రలో తన సేవలందించారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన వెంటనే బాధ్యతలు చేపట్టారు.



స్మితా సబర్వాల్ 2001లో ట్రైనీ కలెక్టర్‌గా విధుల్లో చేరారు. అనంతరం ఉమ్మడి ఏపీలో మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రభుత్వాల నుంచి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తన పనీతీరులో, నలుగురికీ సాయపడుతూ ప్రత్యేక గుర్తింపును పొందారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆమె కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. మిషన్ భగీరథ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆమెను ఆ బాధ్యతల నుంచి తప్పించి తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ సెక్రటరీగా నియమించారు. తాజాగా.. అక్కడ్నుంచి కూడా బదిలీ చేసి రాష్ట్ర యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక కార్యదర్శిగా కొత్త బాధ్యతలు అప్పగించారు.కాగా, సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే స్మితా సబర్వాల్.. పలు సామాజిక అంశాలపై డెరైక్టుగా, రాజకీయ అంశాలపై పరోక్షంగా స్పందిస్తుంటారు. సెలవు రోజుల్లోనూ వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ తెలంగాణ టూరిజం, చేనేత వస్త్రాలను ప్రమోట్ చేసేవారు. ఆమె భర్త అకున్ సబర్వాల్ ఐపీఎస్ ఆఫీసర్ అన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు.



# తెలంగాణకు తుపాను ముప్పు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**


నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారిందని భారత వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. నేడు వాయుగుండం తుపానుగా ఏర్పడబోతుందని హెచ్చరించారు. ఈ తుపానుకు 'ఫెంగల్' తుపానుకుగా నామకరణం చేశారు. ఇప్పటికే ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణం మారిపోయిందని అన్నారు. ఉత్తర వాయువ్య దిశగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతూ నేడు తుపానుగా మారుతుందని చెప్పారు. మరో రెండు రోజుల్లో వాయుగుండంగా మారి తమిళనాడుశ్రీలంక తీరాలవైపు వెళ్లొచ్చునని చెప్పారు. దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఒక్కటెండు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు జల్లులు పడే అవకాశం ఉంది. నాలుగైదు రోజులపాటు విపరీతంగా చల్లగాలులు వీచనున్నాయని అన్నారు. ఈ మేరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో నేడు, ఈనెల 28, 29న మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఈ మేరకు వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు అలర్ట్ జారీ చేశారు.ఇక తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. చలికి ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పరిస్థితి దారుణంగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల 8 డిగ్రీలకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లోని చలి తీవ్రత పెరిగింది. ఆదిలాబాద్, అసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో 15 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం దట్టమైన పొగమంచు ఉంటుండటంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.రానున్న 4 రోజులు చలి తీవ్రత పెరుగుతుందని జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

# ప్రీలాంచ్ పేరుతో మోసం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల పేరుతో 200 మంది నుంచి రూ.48 కోట్లు కాజేసిన దంపతులను సైబరాబాద్ ఆర్థిక నేరాల పరిశోధన విభాగం, పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కూకట్‌పల్లికి చెందిన చక్క భాస్కర్, సుధారాణి దంపతులు ఛైర్మన్, ఎండీలుగా మెసర్స్ ఆర్ హోమ్స్ ఇన్‌ఫ్రా డెవెలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థని స్థాపించి కూకట్‌పల్లి రాజునగర్‌లో ఆఫీస్ ప్రారంభించారు. ఆ సంస్థ ద్వారా వివిధ ప్రాంతాల్లో ప్రాజెక్టులను చేపడుతున్నట్లు సెలబ్రెటీలతో ప్రకటనలు గుప్పించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బ్లిస్ హైట్స్ ప్రాజెక్టు, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కర్ధనూర్‌లో ఓఆర్ఆర్ హైట్స్ ప్రాజెక్టు, సంగారెడ్డిలోనే నాగల్‌గిద్ద మండలం కారాముంగి గ్రామంలో ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టులు ప్రీలాంచ్ చేస్తున్నామని ప్రచారం చేశారు. తమ ప్రాజెక్టులకు అధికారికంగా అన్ని అనుమతులు తీసుకున్నామని, మార్కెట్ కన్నా తక్కువ ధరకే ఫ్లాట్‌లను విక్రయిస్తున్నామని సోషల్‌మీడియాలో చేసిన ప్రచారంతో జనం బోల్తాపడ్డారు.

# హైదరాబాద్ చెరువులపై పూర్తి పర్యవేక్షణ మాదే..



**○ రేవంత్ సర్కారుకు హైకోర్టు కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్ పరధిలోని అన్ని చెరువులపై పూర్తి పర్యవేక్షణ తమదేనని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు స్పష్టం చేసింది. రామమ్మ చెరువుకు సంబంధించిన బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ పిటిషన్ దాఖలు కాగా.. దానిపై స్పందించిన హైకోర్టు ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. అయితే.. గతంలో ప్రభుత్వం చెప్పిన 3532 చెరువులకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను నిర్ధారించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ హైకోర్టు హైదరాబాద్ నగర పరిధిలోని చెరువుల పరిరక్షణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్లోని అన్ని చెరువులకు సంబంధించిన పూర్తి పర్యవేక్షణ తమదేనని హైకోర్టు స్పష్టం చేసింది. రామమ్మ చెరువు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం (నవంబర్ 27న) రోజు హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్ఎండీఏ పరిధిలో మొత్తంగా 3532 చెరువులు ఉన్నాయని.. జులైలో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం పేర్కొనగా.. వాటన్నింటికీ బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ఈరోజు జరిగిన విచారణకు ప్రభుత్వం తరపున హాజరైన హెచ్ఎండీఏ కమిషనర్.. ఇప్పటివరకు 2793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేసినట్లుగా ధర్మాసనానికి తెలిపారు. 530 చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్లు పూర్తయినట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోని అన్ని చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను నిర్ధరిస్తూ తుది నోటిఫికేషన్ జారీ చేసేందుకు మరో 3 నెలల సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. తదుపరి విచారణను డిసెంబరు 30వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.ఇదిలా ఉంటే.. హైదరాబాద్ మహానగర పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నగరంలోని.. చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తూ.. అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లు పరుగెత్తించింది. అయితే.. ఈ కూల్చివేతల్లో కొంత మంది అమాయకుల నిర్మాణాలు కూడా ఉండటంతో.. వాళ్లు హైకోర్టును ఆశ్రయించారు.
ఈ విషయంలో పలు పిటిషన్లు దాఖలు కాగా.. వాటిపై స్పందిస్తూ.. చెరువులు, కుంటలకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను ఎలా నిర్ధారిస్తున్నారు.. గతంలో అనుమతులు ఇచ్చిన తర్వాత కూడా అవి అక్రమ కట్టడాలని ఎలా తేల్చుతారంటూ ప్రభుత్వాన్ని, హైడ్రాను నిలదీసింది. దీంతో.. చెరువులు, కుంటలకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను నిర్ధారించే పనిలో హైడ్రా నిమగ్నమైంది. హైడ్రా అంటే కూల్చటమే కాదు.. బాగు చేయటం కూడా అని నిరూపించేందుకు పలు చెరువులు, కుంటలను అభివృద్ధి చేసే కాకర్యక్రమాలను హైడ్రా చేపట్టింది.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణకు రైల్వేశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర విభజన హామీలలో మరో హామీని కేంద్రం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని 2023 జులై 5న ద. మ రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లెటర్ రాసింది.అప్‌గ్రేడ్ చేసినటువంటి యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లు తయారు చేసేందుకు వీలుగా యూనిట్‌ని అభివృద్ధి చేయాలని ఈ ఏడాది(2024) సెప్టెంబరు 9న రైల్వే బోర్డు ఆదేశాలు జారీచేసింది. కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ప్లాన్‌ను రూపొందించాలని ఈ మేరకు రైల్వే బోర్డు సూచించింది. విభజన హామీల అమలుపై తెలంగాణ రాష్ట్ర అధికారులు, కేంద్ర అధికారులతో హోం శాఖ నిర్వహించిన భేటీలో ఈ విషయం వెల్లడైంది.



# సీతక్క ఆరోపణలు ఖండించినా తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశం తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కాగా.. 130 రోజుల సుదీర్ఘ పోరాటం తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగొచ్చి.. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే.. ఇథనాల్ ఫ్యాక్టరీకి పర్మిషన్ ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోని ఇథనాల్ ఫ్యాక్టరీకి అన్ని అనుమతులు ఇచ్చి.. ఇప్పుడు ఏమీ ఎరుగనట్టుగా నటిస్తూ.. అక్కడి రైతులను రెచ్చగొడుతున్నారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి సీతక్క తదితరులు తీవ్ర ఆరోపణలు చేశారు.
అంతేకాకుండా.. ఇథనాల్ ఫ్యాక్టరీ అనేది కేటీఆర్ ప్రాజెక్టు అని.. ఆయన సంబంధంతోనే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయికిరణ్ యాదవ్ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీకి దిలావర్ పూర్‌లో అన్ని అనుమతులు ఇచ్చారంటూ కీలక ఆరోపణలు చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయంశంగా మారింది. అయితే.. కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.
దిలావర్ పూర్‌లో ఏర్పాటు చేయాలని భావించిన ఇథనాల్ కంపెనీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తలసాని ఖండించారు. ఉన్నతమైన పదవిలో ఉన్నప్పుడు ఎంతో బాధ్యతగా మాట్లాడాలని.. ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకోవాలని.. ఇష్టారీతిన మాట్లాడతాం అంటే సరికాదంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్కను ఉద్దేశించి హితవు పలికారు. ఒకవేళ ఇథనాల్ కంపెనీలో తమకు భాగస్వామ్యం ఉన్నట్లు రుజువు చేస్తే.. ఆరోపణలు చేస్తున్న పార్టీకి, ఆరోపణలు చేసిన వ్యక్తులకే దాన్ని అప్పగిస్తానని తలసాని ప్రకటించారు.
అంతకుముందు.. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ వివాదంపై స్పందించారు. దిలావర్‌పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి పర్మిషన్ ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కానీ ఇప్పుడు మాత్రం ఏమీ తెలియదన్నట్లుగా నటిస్తూ అక్కడి ప్రజలను రెచ్చగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో మాట్లాడటానికి కేటీఆర్‌కు సిగ్గుండాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ఫ్యాక్టరీకి అన్ని అనుమతులు ఇవ్వలేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు దిలావర్‌పూర్ రావాలని.. రైతుల మధ్యే తేల్చుకునేందుకు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.



# వాహనంలోనే రెండంతస్తుల మేడ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

పదిలంగా అల్లుకున్న పొదరిల్లు మాది'' అంటూ అలనాటి సుఖ దుఃఖాలు సినిమాలోని ఓ పాట ఇది. ఈ పాట తగ్గట్లుగానే వీరి జీవితానికి అచ్చంగా సరిపోతుందని చెప్పొచ్చు. రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌కు చెందిన రాందేవ్ అనే వ్యక్తి తన సరకు రవాణా వాహనాన్ని ఇలా రెండస్తుల అరలుగా తయారు చేశారు. తన కుటుంబంతో వరంగల్‌కు వలస వచ్చిన ఆయన, మట్టితో అందంగా తయారు చేసిన వంట పాత్రలు, ఇతర గృహోపకరణాలను విక్రయిస్తున్నారు. ఇలా రోజూ మట్టితో చేసిన పాత్రలు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు.రెండస్తుల అరలు ఏర్పాటు చేసి కింద మట్టి పాత్రలు విక్రయిస్తున్న రాందేవ్
విషయం ఏంటంటే తన వాహనంలో రెండస్తుల అరలుగా తయారు చేసుకుని పైఅంతస్తులో వంట, పడుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు.





కింద తయారు చేసిన మట్టి పాత్రలు పెట్టి విక్రయిస్తున్నారు. బుధవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీ వద్ద మట్టి పాత్ర వస్తువులను అమ్ముతూ ఈటీవీ భారత్ కెమెరాకు చిక్కారు. దీంతో వారిని సంప్రదించగా దాదాపు 1600 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చామని, అన్నీ అమ్ముడుపోయాక తన స్వగ్రామానికి వెళ్తామని రాందేవ్ చెప్పారు. అక్కడున్న స్థానికులు సైతం వాహనంలో తయారు చేసిన రెండస్తుల అరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. కష్టపడాలనే సంకల్పం ఉంటే ఏమీ లేకున్నా బతకొచ్చని కొనియాడారు.



# గేమ్ ఛేంజర్ నానా హైరానా..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ జంటగా మరోసారి గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. తెలుగమ్మాయి అంజలి మరో ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా జనవరి 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటికే షూటింగ్ ను పూర్తి చేసిన మేకర్స్.. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నారు.. మరోవైపు ప్రమోషన్స్ ను చేపడుతున్నారు. ప్రస్తుతం వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రెండు సాంగ్స్ ను రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. తాజాగా మోస్ట్ అవైటెడ్ థర్డ్ సింగిల్ నానా హైరానా మేకర్స్ గురువారం విడుదల చేశారు. రెండు మూడు లైన్లను సింగర్స్ పాడుతున్నట్లు మేకర్స్ రిలీజ్ చేసిన చిన్న వీడియో.. సాంగ్ ను వేరే లెవెల్ లో హిట్ చేసేసింది. ఇప్పుడు పాట రిలీజ్ అయ్యాక ఓ రేంజ్ లో రెస్పాన్స్ అందుకుంటోంది. అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఫుల్ ట్రెండ్ అవుతోంది. నానా హైరానా.. ప్రియమైన హైరానా.. అంటూ సాగుతున్న మెలోడీ సాంగ్ ను సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాశారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ బాణీలు కట్టగా.. శ్రేయ ఘోషాల్, కార్తీక్ పాడారు. అయితే సాంగ్ విజువల్స్ వేరే లెవెల్ లో ఉన్నాయని సినీ ప్రియులు చెబుతున్నారు. డైరెక్టర్ శంకర్ చెప్పినట్లు ఉన్నాయని, ఆయన మార్క్ కనిపిస్తుందని అంటున్నారు. నానా హైరానా సాంగ్ ను మూవీ ఇన్ ఫ్రా రెడ్ టెక్నాలజీతో షూట్ చేశామని, విజువల్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేస్తాయని దర్శకుడు శంకర్ పలుమార్లు తెలిపారు. ఆయన చెప్పినట్లుగానే విజువల్స్ అబ్బురపరిచేలా ఉన్నాయి. కార్తీక్, శ్రేయ ఘోషల్ వాయిసెస్ పాటకు ప్రాణం పోశాయి. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం చాలా అందంగా ఉంది. ఓవరాల్ గా వినడానికి మెలోడీ చాలా బాగుందని మ్యూజిక్ లవర్స్ చెబుతున్నారు. తమన్ అదిరిపోయే ట్యూన్ అందించారని కామెంట్లు పెడుతున్నారు. ఒక మంచి మెలోడీ సాంగ్ ఇచ్చారని అంటున్నారు. శంకర్ మార్క్ పిక్చరైజేషన్ పాటను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లిందని.. సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు వెయిటింగ్ అని కామెంట్లు పెడుతున్నారు.




# నేను రిచ్‌గా చనిపోవాలని అనుకోను

సౌత్‌లో హీరోయిన్‌గా పరిచయం అయ్యి ప్రస్తుతం బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని వరుసగా సినిమాలు చేస్తున్న ముద్దుగుమ్మ తాప్సి. బాలీవుడ్‌లో మొదట లేడీ ఓరియంటెడ్ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చిన తాప్సి ఇప్పుడు హీరోలకు జోడీగా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్‌తో కలిసి డుంకీ సినిమాలో నటించడం ద్వారా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తూ, స్కిన్ షో కి కాస్త దూరంగా ఉంటున్న తాప్సి ముందు ముందు మరిన్ని మంచి హిందీ సినిమాలతో వస్తానంటోంది.రెగ్యులర్‌గా ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే తాప్సి ఇటీవల వారసుల విషయంలో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. తాను కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడ్డాను అని, వారసులకు దక్కినంత ఈజీగా ఆఫర్లు బయటి నుంచి వచ్చిన వారికి ఆఫర్లు లభించవు అంటూ చెప్పుకొచ్చింది. ఇప్పటికీ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ఉన్న ఈ అమ్మడు ముందు ముందు సౌత్ సినిమాలోనూ నటించాలని భావిస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. తెలుగులో ఈమె సినిమాలు చేయక చాలా కాలం అయింది. మంచి ఆఫర్లు వస్తే నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాప్సి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, కానీ పేదవాడిగా చావడం నీ తప్పు అంటూ చాలా మంది ఆర్థిక సలహాలు ఇచ్చే వారు, పెద్ద వారు చెబుతూ ఉంటారు. కానీ తాప్సి మాత్రం తాను రిచ్‌గా చనిపోవాలని కోరుకోవడం లేదు. కానీ ఉన్నంత కాలం చాలా రిచ్‌గా ఉండాలని మాత్రం ఆమె కోరుకుంటుంది.

## sports స్పోర్ట్స్ sports


# పార్లమెంట్‌లో రోహిత్ అదిరే స్పీచ్

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు విజయంతో టీమ్‌ఇండియా ఊపుమీద ఉంది. ఇదే జోరులో రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించాలన్న కసితో ప్లేయర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే రెండో టెస్టుకు ముందు టీమ్‌ఇండియా ఓ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ప్రైమ్ మినిస్టర్ XI vs భారత్ A జట్ల మధ్య నవంబర్ 30న మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లకు ఆస్ట్రేలియా ప్రధాని అంథనీ అల్బనీస్ గురువారం ఆ దేశ పార్లమెంట్‌లో ఆతిథ్యం ఇచ్చారు. ఈ క్రమంలో కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో స్పీచ్ ఇచ్చాడు.



ఇరుదేశాల మధ్య బలమైన సంబంధాలను కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానుల స్ఫూర్తి, పోటీతత్వం బాగుంటుందని అన్నాడు. అందుకే ప్రపంచ క్రికెట్‌లో ఏ జట్టైనా ఆస్ట్రేలియాకు వచ్చి సిరీస్ ఆడేందుకు ఇష్టపడుతుందని పేర్కొన్నాడు. 'భారత్ ఆస్ట్రేలియా మధ్య ఎన్నో ఏళ్లుగా క్రీడా, వాణిజ్యంలో సత్సంబంధాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాకు వచ్చి ఇక్కడ క్రికెట్ ఆడడాన్ని మేం ఆస్వాదిస్తాం. అదే సమయంలో ఆసీస్‌లో ఆడటం కఠిన సవాళ్లతో కూడుకున్నదే. గతంలోనూ విజయవంతంగా సిరీస్‌లను ముగించాం. ఈసారి ఇక్కడికి రావడంతోనే శుభారంభం చేశాం'

'అదే జోష్‌ను పర్యటన ఆసాంతం కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. దేశంలోని విభిన్న సిటీలకు వెళ్లడం మంచి అనుభవం. మంచి ఆతిథ్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు సర్. నాణ్యమైన క్రికెట్‌తో మిమ్మల్ని సంతోషపెడతాం. ఇలాంటి గొప్ప ప్రదేశానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు. ఇరు దేశాల క్రికెట్ పోటీని ఆస్వాదిస్తారని భావిస్తున్నాం' అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రస్తుతం రోహిత్ స్పీచ్‌కు సంబంధించిన వీడియో సోషల్ వైరల్‌గా మారింది.కాగా, బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో డిసెంబర్ 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఇది డే/నైట్ (పింక్ బాల్) టెస్టు మ్యాచ్. ఈ మ్యాచ్‌కు అడిలైడ్ వేదిక కానుంది. పింక్ బాల్ టెస్టు కోసం ఈ వార్మప్ మ్యాచ్‌ను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో టీమ్‌ఇండియా ఉంది.





శ్రీలంక చెత్త రికార్డు!

# 42 పరుగులకే ఆలౌట్

శ్రీలంక క్రికెట్ జట్టు చెత్త రికార్డు మూట గట్టుకుంది. సౌతాఫ్రికాతో డర్బన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో 42 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 13.5 ఓవర్లలోనే ఆలౌటైంది. సఫారీల బౌలింగ్ దెబ్బకు లంక బ్యాటింగ్ ఆర్డర్ కుదేలైంది. జట్టులో ఏకంగా ఐదుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. కామిందు మెండీస్ (13 పరుగులు) టాప్ స్కోరర్. మార్కో జాన్సన్ 7 వికెట్లతో లంక పతనాన్ని శాసించాడు. గెరాల్డ్ కాట్జీ 2, కగిసో రబాడ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, టెస్టు క్రికెట్ చరిత్రలో శ్రీలంకకు ఇదే అత్యల్ప స్కోర్ కావడం గమనార్హం.

**జాన్సన్ అదరహో**

ఇటీవల మెగా వేలంలో మార్కో జాన్సన్ రూ.7 కోట్లు దక్కించుకున్నాడు. జాన్సన్‌ను పంజాబ్ కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. వేలం ఇచ్చిన ఉత్సాహమో ఏమో కానీ, జాన్సన్ ఈ మ్యాచ్‌లో 120ఏళ్ల రికార్డును అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జాన్సన్ 6.5 ఓవర్లలో 13 పరుగులిచ్చి, 7 వికెట్లు నేలకూల్చాడు. అంటే 35 బంతుల్లోనే సఫారీ పేసర్ ఈ ఘనత సాధించాడు. దీంతో టెస్టుల్లో 120 ఏళ్ల రికార్డును జాన్సన్ సమం చేశాడు. 1904లో ఆస్ట్రేలియా బౌలర్ హ్యూజ్ ట్రంబల్ కూడా 35 బంతుల్లోనే 7 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో అత్యంత తక్కువ బంతుల్లో ఈ ఫీట్ సాధించిన బౌలర్‌గా ట్రంబల్ కొనసాగుతున్నాడు. దాదాపు 120ఏళ్ల తర్వాత జాన్సన్ ఈ రికార్డును అందుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 191 పరుగులకు ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లోనే ఆతిథ్య సఫారీ జట్టుకు 149 పరుగుల ఆధిక్యం లభించింది.

**టెస్టుల్లో శ్రీలంక అత్యల్ప స్కోర్లు**

42 vs సౌతాఫ్రికా- డర్బన్- 2024
71 vs పాకిస్థాన్- క్యాండీ- 1994
73 vs పాకిస్థాన్- క్యాండీ- 2006
81 vs ఇంగ్లాండ్- కొలంబో - 2001
82 vs భారత్- చండీగఢ్ - 1990
82 vs ఇంగ్లాండ్- కార్డిఫ్- 2011

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151.
Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in